## ఐలోని మల్లన్న ఆలయంలో నందీశ్వరునికి ప్రత్యేక పూజలు



2 లో



సూర్య
దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 29 | డిసెంబర్ | 2024 | పేజీలు : 18



# నాణ్యతలేని రోడ్లకు

# పైసా వసూల్

ఇరుకుగా మేడిపల్లి టోల్ గేటు

ఇబ్బంది పడుతున్న వాహనదారులు

భారీ వాహనాలకు తప్పని తిప్పలు

కాటారం, డిసెంబర్28, మేజర్ సూర్య న్యూస్: నాణ్యత లేని రహదారికి టోల్ గేట్ ఏర్పాటుచేసి పైసల్ వసూలు చేస్తున్నారు.కాటారం– భూపాలపల్లి నేషనల్ హైవే 353(సీ ) రహదారి మేడిపల్లి వద్ద ఏర్పాటుచేసిన టోల్ గేట్ సమస్యలకు నిలయంగా మారింది. నేషనల్ హైవేపై ఏర్పాటుచేసిన టోల్ గేట్ భారీ వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. టోల్ గేట్ ప్రారంభం నుండి నిత్యం సమస్యలకు నిలయంగా మిగతా 2లో..

## భయం గుప్పెట్లో నల్లబెల్లి పరిసర ప్రాంతాలు

మళ్ళీ కనిపించిన పులి అడుగులు

పొలం పనులు రెండు మూడు రోజులు వాయిదా వేసుకుంటే మంచిది

నర్సంపేట అటవీ అధికారి కిరణ్

4 లో



### ముందస్తు చర్యలతో వరంగల్ కమిషనరేట్లో

# నేరాల అదుపు


వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఈ ఏడాది నేరాలు అదుపులో ఉండడం తో పాటు తగ్గు ముఖం పట్టినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శనివారం సిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ 2024 సంబంధించి క్రైమ్ రౌండప్ మీడియా సమావేశాన్ని కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వరంగల్ కమిషనరేట్ పోలీసులు మిగతా 2లో..



## ఐలోని మల్లన్న ఆలయంలో

# నందీశ్వరునికి ప్రత్యేక పూజలు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య డిసెంబర్ (28) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం నందు బహుళ త్రయోదశిని పురస్కరించుకొని ప్రదోషకాలంలో శ్రీ నందీశ్వర స్వామివా రికి అభిషేకం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహ ణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ శర్మ వేద పారాయణ దారులు గట్టు పురుషోత్తం శర్మ , విక్రాంత్ వినాయక్ జోషి,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, సాయి శర్మ,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యలతో వరంగల్ కమిషనరేట్లో

# నేరాల అదుపు



మొదటి పేజీ తరువాయి..

ముందస్తు ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియం త్రించినట్లు తెలిపారు. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని పేర్కొన్నారు. గత ఏడాదితో పాటు ప్రస్తుత ఏడాది జరిగిన నేరాలకు వ్యత్యాసాలను పోలీస్ కమిషనర్ వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తు త సంవత్సరం 14,406 కేసులు నమోదు కాగా గత ఏడాది కన్న 3.21 శాతం కేసులు తక్కువగా నమోదు అయినట్లు చెప్పారు. అదే విధంగా గత సంవత్సర గణాంకాల అధారంగా చేసుకోని ప్రస్తుత సంవత్సరంలో హత్య లు 16.67 శాతం తగ్గాయని, అలాగే ఆస్తి నేరాలకు సంబంధించి స్వల్పంగా 2.23 శాతం తగ్గడంతో పాటు 11 కోట్ల81 లక్షల రూపాయల విలువ గల చోరీ సోత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీటితో పాటు వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలకు చెందిన 18 అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహిళలపై నేరాలకు సంబంధించి 11 శాతం, మోసాలు 16 శాతం, అపరహణ 7.45 శాతం చోప్పున గత సంవత్సరం కన్నా తక్కువ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అలాగే పోలీసులు తీసుకున్న ప్రత్యేక చోరవ వలన ఏడాది రొడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించినట్లు పేర్కొన్నారు. ఇందులో గతే ఏడాది 1558 రోడ్డు ప్రమాదాలు జరగగా, ప్రస్తుత సంవత్సరంలో 1434 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయాయని, అలాగే ఈ రోడ్డు ప్రమాదాల్లో గత సంవత్సరం 499 మంది మరణించగా, ఈ ఏడాది 417 మంది మరణించారని తెలిపారు. గత సంవత్సరం కన్నా 12.30 శాతం తక్కువగా రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలు తగ్గించబడ్డాయని, సైబర్ నేరాలకు సంబంధించి 772 కేసులు నమోదు కావడంతో పాటు సైబర్ నెరగాళ్ల నుండి సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయలను తిరిగి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న చర్యల్లో భాగంగా 147 కేసుల్లో సుమారు 2కోట్ల 63లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు 321మంది నేరస్తులు అరెస్టు చేసినట్లు చెప్పారు. నేరాలకు సంబంధించి పోలీసులు నైపుణ్యంతో కూడిన దర్యాప్తు చేయడంతో పాటు తగిన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడంతో 2462 మందిపై నేరాలు నిరూపణ కావడంతో శిక్షలు విధించబడ్డాయన్నారు. ఇది గతే ఏడాది కంటే 42 శాతం ఎక్కువగా నమోదయిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. సమావేశంలో ఈస్జోన్ డిసిపి రవీందర్, ఎ.ఎస్పీ మనాన్ భత్, అదనపు డిసిపి రవి, ఎసిపిలు జితేందర్ రెడ్డి, డేవిడ్రాజు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని రోడ్లకు పైసా వసూల్

మొదటి పేజీ తరువాయి..

మారింది నేషనల్ హైవేపై ఏర్పాటుచేసిన టోల్ గేట్ భారీ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. టోల్ గేట్ ప్రారంభం నుండి నిత్యం సమస్యలకు నిలయంగా మారింది. అంతర్రాష్ట్ర రహదారి కావడంతో వందల సంఖ్యలో భారీ వాహనాలు ఎత్తైన లోడులతో వస్తుండడంతో టోల్గేట్ ఇరుకుగా ఉండడంతో ధ్వంసం అవుతున్నట్లు డ్రైవర్లు పేర్కొంటున్నారు. నేషనల్ హైవే అయినప్పటికీ రహదారి మొత్తం గుంతలతో పాటు, ఎడ్ల బండి వెళ్లే రహదారి ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. టోల్గేట్ యజమాన్యం సరైన వసతులు కల్పించకుండానే శర వేగంగా టోల్గేట్ ప్రారంభించి అధిక రేరెట్లు వసూలు చేస్తున్నారు. ఈ రహదారి వెంబడి నిత్యం బొగ్గు టిప్పర్లు, భారీ ఇసుక లారీలు, కంకర, ఐరన్, మిషనరీ తో వెళ్లే వాహనాలు ఇరుకుగా రహదారి ఉండడంతో క్యాబిన్ లతోపాటు టైర్లు పగులుతున్నాయని డ్రైవర్లు పేర్కొంటున్నారు. శనివారం టోల్ గేట్ ద్వారా తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ టైర్లు పలగడంతో డ్రైవర్ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నేషనల్ హైవే అధికారులు స్పందించి టోల్ గేట్ వెడల్పును పెంచాలని




కోరుతున్నారు.

# కాలనీ సమస్యలన్నింటిని త్వరలో పరిష్కరిస్తా



**సమస్యలన్నింటిని దశల వారీగా పరిష్కరిస్తాం**

**వర్ధన్నపేట ఎ మ్మెల్యే కేఆర్ నాగరాజు**

**కడిపికొండ లోని రాజీవ్ స్వగృహ , ఇందరమ్మ ఇండ్ల కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావిణ్య,కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

కాజిపేట, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: కాలనీ సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావిణ్య, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి కడిపికొండ లోని రాజీవ్ స్వ గృహ, ఇందిరమ్మ ఇండ్ల కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వారి కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని





ఎమ్మెల్యే నాగరాజును కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఇక్కడ 16 బ్లాక్ లు ఉన్నాయని ప్రతి బ్లాక్ నుండి ఒకరిని తీసుకొని 16 మంది తో కమిటీగా ఏర్పడాలని సూచించారు. కాలనీ సమస్యలు అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా శానిటేషన్ కొరకు ఒక వాహనాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమస్యలన్నింటిని దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ బిల్డింగ్ పరిస్థితిని ఇంటి లోపల, బయట చూసామని తెలిపారు. మీరు మొదటగా ఒక కమిటీగా ఏర్పడాలని లేని చో సమస్యలు పరిష్కారం కావని చెప్పారు. మేము ఎంత చెప్పినప్పటికి మా అధికారులు వచ్చినా కూడా కమిటీ లేకపోతే సమస్యలు పరిష్కారం కావని తెలిపారు. నగరంలో ఉన్న అపార్ట్ మెంట్ లో వలే మీరు కమిటీ మేసుకొని నిర్వహణ కొరకు కొంత ఫీజును వసూలు చేసి శానిటేషన్ , ప్లంబింగ్, ఎలక్ట్రిసిటి సమస్యలను మీరే పరిష్కరించుకోవాలన్నారు. మీరు కమిటీ ఏర్పాటు చేసుకుంటే జిడబ్ల్యూఎంసి వార్డు అధికారిని కూడా కమిటిని సూపర్ వైజర్ చేసే విధంగా చేస్తామని తెలి పారు. ఇంటి నెంబర్లు కొరకు కమిషనర్ చెప్పినట్లు అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గృహ, నిర్మాణ, మున్సిపల్ , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



### పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### పంగిడిపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

టేకుమట్ల డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రస్తావన ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా అట్టి కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆ భగవంతున్ని శనివారం కోరుకున్నారు. అనంతరం భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మం డలం పంగిడిపల్లి గ్రామంలో ముదిరాజ్ గ్రామ కమిటీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణరావు అమ్మ వారిని( పెద్దమ్మ తల్లిని ) దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అంతకుముందు కాంగ్రెస్ నేతలు, ముదిరాజ్ కులస్తులు, గ్రా మస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారా యణ రావు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వ ర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ఇక్కడ పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ప్రజా పాలనలో మత్స్యకారులకు ఉపాధి మెరుగు పడిందని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వై నాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య, ఏనుగు లచ్చిరెడ్డి, మాదాసి మహేందర్, కొయ్యల చిరంజీవి,గంధం సారయ్య, దాసరి కుమారస్వామి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి,యూత్ కాంగ్రెస్మండల అధ్యక్షులు కొల్గూరి అనిల్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుమరుగుల సంపత్, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,





## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా



గీసుగొండ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఊకల్ హవేలీ గ్రామానికి చెందిన మున్నంగి వెంకట్ రెడ్డి మృతిచెందారు. విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంకట్ రెడ్డి పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హర్జ్య తండాలో ఇటీవలే మృతిచెందిన బోడ ఈర్య నాయక్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరియాపురం గ్రామానికి చెందిన రంపీస శ్యాంసుందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సిపిఎం పార్టీలో చేరిక



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 28 సూర్య మేజర్ : పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ములుగు జిల్లా సిపిఎం పార్టీ కార్య దర్శి బి రెడ్డి సాంబశివ అన్నారుములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో కే కొండపురం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 20 కుటుం బాలు ములుగు జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి బి రెడ్డి సాంబశివ ఆధ్వర్యం లో చేరారు శనివారం నాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కొరకు అనునిత్యం ప్రజా పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ పేద ప్రజానీకానికి ఎల్లవేళలా అండగా ఉంటుం దని హామీ ఇచ్చారురాష్ట్రీయ రహదారి అత్యంత దారుణంగా ఉందని రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ప్రజల అనేక అవస్థలు పడుతున్నారని అనేక శ్వాసకోశ వ్యాధులకు గురికావాల్సి వస్తుందని రోడ్డు నిర్మాణానికి కొరకు దశల వారి ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు కే కొండాపురం గ్రామస్తులకు గత కొద్ది సంవత్సరాలుగా నాయక పోడు ( ఎస్ టి ) సర్టిఫికెట్లు పొంది ఉన్నారని కొద్ది రోజులుగా వీరంతా ఎస్టీలు కాదని ఎస్టీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు తాసిల్దార్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు సర్టిఫికెట్ పొందే వరకు పోరాట నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మండల కమిటీ నాయకులు కట్ల నరసింహాచారి చిట్టెం ఆదినారాయణ పరిశీల రాంబాబు కాపుల వెంకటేశ్వర్లు గ్రామస్తులు బాణారి సమ్మయ్య గణేషు శ్రీనివాసరావు సురేష్ రాణి ప్రభావతి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బిజెపి నేతల పరామర్శ



చిట్యాల డిసెంబర్ 28 మేజ ర్ న్యూస్: మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన మం దల రామకృష్ణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా శని వారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బు ర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు చెక్క నర్సయ్య, అనుప మహేష్, ఎర్ర రాకేష్ రెడ్డి, మాదారపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫైటర్ మరియు ట్రూ స్టార్ పురుగు మందులను ఆవిష్కరించిన జీవన్ కుమార్




వరంగల్, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: వరం గల్లోని నవత ఆగ్రో కెమికల్స్ ఆధ్వర్యంలో జీఎస్పీ క్రాప్ సైన్స్ లిమిటెడ్ యొక్క నూతన ఉత్పాదనలను జోనల్ మేనేజర్ జీవన్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీటక నాశనం కోసం ఫైటర్ అనే మందును,తెగుళ్ల నివారణకు ట్రూ స్టార్ అనే మందును లాంచ్ చేయడం జరిగిందని అన్నారు.ఈ మందు బాగా పనిచేస్తుందని, రైతులు దీన్ని తమ పంటలకు ఉపయో గించినట్లయితే, వివిధ కీటకాల బారి నుండి, తెగుళ్ల బారి నుండి పంటలను కాపాడుకొని,అధిక దిగుబడి సాధించవ చ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో నవత ఆగ్రో కెమికల్స్ నుండి మహంత్, సరస్వతి ఆగ్రో కెమికల్స్ నుండి రమేష్, సర్వేశ్వర నుండి అశోక్, దయాకర్,విమల్ రాజు,టి ఎం అంజిబాబు,ఎం ఎం వీరభద్ర తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన, ఆరు గ్యారంటీలపై కళా ప్రదర్శన

ములుగు రూరల్, డిసెంబర్ 28 ( మేజర్ న్యూస్ సూర్య) – కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరుగ్యారంటీలు, ప్రజాపాలనను వివరిస్తూ తెలంగాణ సాంస్కృతిక కళాసారథి బోడకిషన్ కళాబృందం ఆధ్వర్యంలోశనివారం ములుగు మండలం జాకారం గ్రామంలో కళాయాత్ర నిర్వహించారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కో పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్విని పరుచుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాపాలన కళాజాత నిర్వహిస్తున్నారు. ఈ కళాప్రదర్శన కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్, రేల కుమార్, అమ్మ పాట తిరుపతి, గోల్కొండ బుచ్చయ్య, నరేష్, రామంచి సురేష్, ఈర్ల సాగర్, కనకం రాజేందర్, భాస్కర్, దీపక్, రాము, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.



## టస్సార్, పత్తి ,మిర్చి ఎగుమతికి కార్యాచరణ రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్:టస్సార్, పత్తి ,మిర్చి ఎగుమతికి కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి టస్సార్, పత్తి మిర్చిలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేసేందుకు జిల్లా స్థాయి వెబ్ సైట్ రూపొందించాలని తెలిపారు. రైతుల పారిశ్రామికాభివృద్ధికి ఉపాధి, గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తులను గుర్తించడానికి, వ్యాపారాలు నిర్వహణకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆయన తెలిపారు. ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి గల అడ్డంకులను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఉత్పత్తి నాణ్యత నైపుణ్యాభివృద్ధిని మెరుగుపరచడానికి ఉత్పత్తిదారులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అనుసంధానం చేస్తూ రైతులు సద్వినియోగం చేసుకునే విదంగా అవగహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశానికి వర్చువల్ ద్వారా హైదరాబాద్ నుండి డైరెక్టర్ జనరల్ ఫారెన్ ట్రేడ్ ప్రతినిధి శైలజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, నాబార్డు డీడీఎం రవి కుమార్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యాన వనశాఖాధి వెంకటేశం, సెరికల్చర్ అధికారి సమ్మయ్య, ఖాదీ గ్రామీణాభివృద్ధి శాఖ ఏడి రాఘవరావు, జిన్నింగ్ మిల్లు, రైస్ మిల్లర్ల, టస్సార్ కోఆపరేటివ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో వసతుల పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్: అంగన్వాడీ కేంద్రాల్లో మరమ్మతులు, రంగులు, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు కల్పన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి రాజ్, టిజిఈడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ, పంచాయతి రాజ్, టిజి ఈడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 కేంద్రాలు అప్ గ్రేడ్, 50 కేంద్రాల్లో మంచినీరు, 64 కేంద్రాల్లో మరుగుదొడ్లు, 64 కేంద్రాలకు రంగులు వేయు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, పీఆర్, టిజిఈడబ్ల్యూ ఐడిసి ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భయం గుప్పెట్లో నల్లబెల్లి పరిసర ప్రాంతాలు



నర్సంపేట, డిసెంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లి మండలం లో గత రెండు మూడు రోజులుగా పెద్ద పులి సంచరిస్తుంది.నల్లబెల్లి మండలం రుద్రగూడెం, ఓల్లె నర్సయ్య పల్లి,నాగరాజు పల్లి గ్రామ శివారులలోని పంట చెను లలో సంచరించినట్లు అటవీ అధికారులు గుర్తించారు.అడుగులని బట్టి పెద్ద పులి గా నిర్ధారణ చేశారు.దీంతో గ్రామస్తులు పంట పనులకి వెళ్ళే రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు.అయితే అటవీ అధికారులు పులి జాడను కనుగునే ప్రయత్నం చేస్తున్నారు.పెద్ద పులి ఛత్తీస్ ఘడ్ అడవి లో నుండి ఇటు వైపు సంచరించినట్లుగా అనుమానిస్తున్నారు.అయితే అటవీ అధికారులు పెద్ద పులి అడుగు జాడలు గా గుర్తించి పంట పనులకి వెళ్ళే రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.పొలం పనులు ఒక రెండు మూడు రోజులు వాయిదా వేసుకుంటే మంచిదని మరి అత్యవసరం అయితే ముగ్గురు నలుగురు వెళ్ళాలని,పులి సంచారం పూర్తిగా తగ్గే అంత వరకు తప్పదని నర్సంపేట అటవీ అధికారి కిరణ్ సూచించారు.





## ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలు తప్పని సరిగా అమలు చేయాలి

### విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను తప్పని సరిగా అమలు చేయాలని , పిల్లలకు నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, ఆర్సిఓలతో కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చలికాలం సీజనల్ వ్యాధుల నివారణ కై రోజు పరిశుభ్రంగా ఉండేందుకు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల స్నానానికి వేడి నీటిని అందించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లా లో లేని విధంగా మన వరంగల్ జిల్లా లో విద్యా రంగం అభివృద్ధికి కొత్త ఒరవడి తీసుకు వచ్చేందుకు వచ్చే విద్య సంవత్సరానికి హాజరు శాతం పెంచేందుకు మౌలిక వసతుల కల్పనలో తీసుకోవలసిన జాగ్రత్తల పై తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదికలు సమర్పించేలా సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు.సమావేశంలో జిల్లా పరిషత్తు సీఈవో రాం రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పాలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్,గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా విద్య శాఖ అధికారి జ్ఞానేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు ఆర్ సి ఓ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియలో వేగం పెంచాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

పాలకుర్తి, డిసెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారుశనివారంజిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే సరళిని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల పూర్తి వివరాలను సేకరించి, యాప్ లో సక్రమంగా నమోదు చేయాలని, ఎటువంటి అలసత్వం వహించరాదని తెలిపారు. అవసరమైన భూమి పత్రాలు, కరెంట్ బిల్లు, వంటి వాటిని సరైన విధంగా పరిశీలించి, ఇంటి చిత్రాలను స్పష్టంగా తీసి, సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్ లో పొందుపరచాలని సూచించారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్ లతో నిర్వహించిన గూగుల్ మీట్ ద్వారా వారికి తగిన సలహాలు, సూచనలు చేశారు. సర్వే నిదానంగా జరిగే గ్రామాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియలో వేగం పెంచి, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించుటకు, వారి కనీస జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత




ప్రాధాన్యతతో సర్వేను చేపట్టిందని తెలిపారు.కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు, ఎంపిఓ రవీందర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు హనుమకొండ జేఎన్ఎస్ లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. పోటీలను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య లు ప్రారంభించిన అనంతరం తిలకించారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ లో భాగంగా నిర్వహించిన పోటీలో హ్యాండ్ బాల్ ఆటను మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు క్రీడాకారులతో కలిసి ఆడారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వివిధ క్రీడాంశాలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పరిచయం చేసుకున్నారు.





క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన, స్పోర్టట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, ఇతర అధికారులు, కోచ్ లు, వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.






## డబుల్ బెడ్ రూం లను దివ్యాంగులకు కేటాయించుటకు సిద్ధం చేయండి

### పైడిపల్లి లో డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి డిసెంబర్28 మేజర్ న్యూస్ (సూర్య): పైడిపల్లి లో గల రెండు పడకల గదుల ఇళ్లకు మరమ్మతులు చేసి దివ్యాంగులకు కేటాయించుటకు సిద్దంగా ఉంచాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ నగరంలోని పైడిపల్లి లో నిర్మించిన 70 రెండు పడక గదులను వారు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం,ప్రహరి గోడ చిన్న చిన్న మరమ్మతులు తొందరగా చేయాలన్నారు. డబుల్ బెడ్ రూముల భవనం మూడు అంతస్తులు ఉన్నందున దివ్యంగుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిష సీఈవో రామిరెడ్డి, తజసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్,గృహ నిర్మాణ ఆర్ అండ్ బి శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు,దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.









## విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ

మంగపేట, డిశంబర్ 28, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రేగులగూడెం ఎంపిపిఎస్ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లేస్ట్ పంపిణీ నిర్వహించగా ఎంఈఓ పొడెం మేనక హాజరై అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలు ఉప యోగించుకొని చదువుకోవాలని అన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతు జ్వాలా ట్రస్ట్ ఇలాంటి సేవలు చేయడం అభినంద నీయం అని ప్రశంసించారు. కార్యక్రమంలో రేగుల గూడెం హెచ్ ఎం మాలోతు రాజు, కమలాపురం కాంప్లెక్స్ హెచ్ ఎం గడ్డి శ్రీనివాస్, జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ మరియు ట్రస్ట్ సభ్యులు ఇంతియాజ్ పూర్ణ, పాషా, గ్రామస్తులు కుంజం బుట్టయ్య, జయమ్మ, నందిని, తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ఆ మజాకా..!

## బీసీ కాలనిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ



శాయంపేట, డిసెంబర్ 28,(సూర్య న్యూస్ ) : శాయంపేట మండల కేంద్రంలోని గురు స్వామి లోకల బోయిన కుమారస్వామి ఇంట్లో శని వారం మహా పడిపూజను వరంగల్ హరిహర క్షేత్ర ప్రధాన అర్చకులు అనంత పద్మనాభ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను వైభవంగా నిర్వహించినారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వినాయకుడు,లక్ష్మీదేవి, అయ్యప్ప స్వామి పటాలను అలంకరించారు. అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతా లతో వివిధ రకాల పూలతో అభిషేకం నిర్వహించినారు.వరంగల్ ఆర్కెస్ట్రా వారు పాడిన వివిధ రకాల భజనలతో గ్రామమంతా మార్మో గింది అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ గురుస్వామి సామల బిక్షపతి, కందగట్ల రమేష్, జిన్నా శ్రీనివాసరెడ్డి,వినుకొండ రాజ్ కుమార్, బాసాని మల్లికార్జున్, బాలకృష్ణ, దిద్ది రమేష్, బొల్లపల్లి సదానందం, మార్త సుమన్,గట్టు కిషన్,గోరంట్ల ప్రశాంత్,మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మాజీ ఎంపీటీసీ వినుకొండ శంకరాచారి, తిప్పారపు ప్రభాకర్, వనం విశాల్,కోమటి రవి కమల్,మాధవ,చంటి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించిన బానోత్ చార్మి



కాటారం, డిసెంబర్ 28, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎంక పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని టి జీ టీ డబ్ల్యూ ఆర్ జె సి పాఠశాల విద్యార్థి బానోతు ఛార్మి 50 కేజీల పాయింట్ ఫైటింగ్ విభాగంలో కాంస్య పథకం పొందారు. ఈ సందర్భంగా తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు పథకం సాధించిన విద్యార్థిని బానోత్ చార్మిని, మాస్టర్ మాదాసి (కరాటే) శ్రీనును అభినందించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఇన్స్ట్రక్టర్ గోసిక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే సరళిని పరిశీలించిన తహసిల్దార్



గణపురం రూరల్, డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది. చెల్పూర్ గ్రామంలో శనివారం కొనసాగిన సర్వే సరళిని తహసీల్దార్ సత్యనారాయణ స్వామి పరిశీలించారు. సర్వేకు సంబంధించిన సలహాలు సూచనలు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి జూనియర్ అసిస్టెంట్ అశోక్ లు పాల్గొన్నారు.

### వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు ఫైన్లు

### నంబర్ ప్లేట్ లేని వాహనాలకు నంబర్ వేయించిన సీఐ హరికృష్ణ

### సీఐ ఆ మజాకా అంటున్న వాహనదారులు

కమలాపూర్ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ జంక్షన్ వద్ద సీఐ హరికృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీ నిర్వహించి వాహన ధ్రువీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్ లేని పలు వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించి జరిమానా విధించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలకు సీఐ హరికృష్ణ దగ్గర ఉండి మరి నంబర్లు వేయించారు. ఈ సందర్భంగా సీఐ హరికృష్ణ





మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపినా, మైనర్ల కు వాహనాలు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లను రోడ్లపై నడపవద్దని, పొలాల వద్దనే ట్రాక్టర్ల కు కేజ్ వీల్స్ అమర్చుకోవాలని ట్రాక్టర్ డ్రైవర్లకు, రైతులకు సూచించారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే రోడ్డెక్కాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖకు వాహనదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధిస్తూ నంబర్ ప్లేట్ లేని వాహనాలకు సీఐ హరికృష్ణ దగ్గర ఉండి మరి నంబర్ రాయించడం పట్ల పలువురు వాహనదారులు సీఐ ఆ మజాకా అని అంటున్నారు.

## ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ గా గంటా కిరణ్మయి



కాటారం, డిసెంబర్ 28, మేజర్ సూర్య న్యూస్: ఆఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ ) స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా కాటారం మండల కేంద్రానికి చెందిన గంట కిరణ్మయి ఎన్నికైనారు. ఈనెల 23 24 25 తేదీలలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల లను నిర్వ హించారు. మహాసభలలో అనేక రకాల వి ద్యా, సామాజిక సమస్యల పైన అనేక తీర్మా నాలు చేశారు. అనం తరం ఏబీవీపీ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ప్రకటించారు ఈ నూతన కార్యవర్గంలో లో భూపా లపల్లి జిల్లా కాటారం కి చెందిన గంటా కిరణ్మయిని స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ గా ఎన్నుకున్నారు. గతంలో కిర ణ్మయి భూపాలపల్లి నగర కార్యదర్శి గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలుగా బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర శాఖలో స్థానం కల్పించి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ గా ఎన్నుకున్న రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే అనునిత్యం విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు కిరణ్మయి ఎన్నిక పట్ల కరీంనగర్ విభాగ్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నేతలు



గణపురం రూరల్ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామం లో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం తో పాటు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. పంగిడి పల్లి మత్స్య సొసైటీ పిలుపు తో ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్నట్లు సుభాష్ తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో అందరు బాగుండాలని పాడిపంటలతో ప్రజలంతా ఆనందం గా జీవనం సాగించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ సిరివెని శంకర్ ముదిరాజ్ వైస్ చైర్మన్ చిలివేణి కుమార్ ముదిరాజ్ కుల పెద్దమనిషి రవి ముదిరాజ్ జిల్లా నాయకులు అల్లం స్వామి ముదిరాజ్ డైరెక్టర్ మహేందర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.



# ధాన్యం తరలింపు ప్రక్రియ
# త్వరగా పూర్తి చేయాలి



## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి సూర్య, ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్: ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.శనివారం వెలిషాలపల్లి, భాస్కర్గడ్డ దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కొనుగోలు. కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించి, సౌకర్యాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు రైతుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. ధాన్యం. మిల్లులకు రవాణా చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, ప్యాకింగ్ వంటి కార్యకలాపాలు సజావుగా జరుగుతున్నాయా లేదా అని రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు మరింత సులభతరంగా, పారదర్శకంగా సేవలందించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్,



సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా ఎఫ్ఎస్టిపి పనులు పూర్తి చేయాలి

## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

## క్షేత్ర స్థాయిలో పలు అభివృద్ధి పనుల పరిశీలన



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య:నిర్దిష్ట గడువులోగా ఎఫ్ ఎస్ టి పి పనులు పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ నగర పరిధికి సంబంధించి స్మార్ట్ సిటీ పథకం లో భాగం గా కొనసాగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు కొనసాగుతున్న ఉర్సు రోడ్ కరీమాబాద్ రోడ్డు పనులతో పాటు అమ్మవారిపేటలో 150 ఎమ్ ఎల్ డి సామర్థ్యంతో నిమిత్తమవుతున్న మానవ మలమూత్రాల శుద్ధికరణ కేంద్రం( ఎఫ్ ఎస్ టి పి) పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం కమిషనర్ ఎఫ్ ఎస్ టి పి పనుల స్థితిగతుల తీరు ను తెలుసుకునే క్రమం లో ఇప్పటి వరకూ ఎంత శాతం పనులు పూర్తి చేశారని అడగగా 60 శాతం పనులు పూర్తి అయ్యాయని సివిల్ పనులతో పాటు శుద్ధికరణకు సంబంధించి కొన్ని యంత్రాలను అమర్చవలసి ఉందని అధికారులు తెలిపారు. నెల రోజు లోగా పనులను పూర్తి చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భం గా పూర్తి చేసిన పలు నిర్మాణ పనులను కమిషనర్ కొలతలు వేసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి ,ఈ ఈ లు శ్రీనివాస్, మహేందర్ డి ఈ రాజ్ కుమార్ ఏ ఈలు మోజామిల్ సంతోష్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్రం శ్రీను స్మార్ట్ సిటీ పి ఎం సి భాస్కర్ రెడ్డి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు





# వేలం వేసిన ధాన్యాన్ని
# ఈ నెల 31లోగా పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్: రవి 2022, 23 లో వేలం వేసిన ధాన్యాన్ని ఈనెల 31 లోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. రబీ 2022-23 వేలం వేసిన ధాన్యం రబీ 2023-24 కస్టమ్ మిల్లింగ్ రైస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీ 2022-23లో వేలం వేసిన ధాన్యాన్ని 2024 డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, రబీ 2023-24 కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు సమయ పరిమితులను పాటిస్తూ అన్ని ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు తగిన చర్యలు తీసుకోవాలని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, డిఎం రాములు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# జంతు వధశాలకు వేలం నిర్వహణ

## హనుమకొండ, వరంగల్ ,కాజీపేట

## స్లాటర్ హౌస్ లకు బహిరంగ వేలం



వరంగల్ ,డిసెంబర్ 28 , మేజర్ న్యూస్ సూర్య: బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలలో గల స్లాటర్ హౌజ్ ల నిర్వహణకు బహిరంగ వేలం ద్వారా అర్హులను ఎంపిక చేసినట్లు అదనపు కమిషనర్ జోనా తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అదనపు కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా 3 జంతు వధ శాల లకు చెందిన వారిని ఎంపికలు చేసినట్టు తెలిపారు. 1 జనవరి 2025 నుండి 31 డిసెంబర్ 2025 వరకు ఒక సంవత్సర కాల పరిమితికి వర్తిస్తుందని, వరంగల్ జంతు వధ శాలకు సంబంధించి 8 మంది వేలం లో పాల్గొనగా రూ.7 లక్షల 53 వేల కు జీ.సత్యనారాయణ, హన్మకొండ జంతు వధ శాలకు సంబంధించి 3 వ్యక్తులు వేలం లో పాల్గొనగా రూ.7 లక్షల 8 వేల కు సయ్యద్ జహంగీర్, ఖాజీపేట జంతు వధ శాలకు సంబంధించి 2 వ్యక్తులు వేలం లో పోటీ పడగ రూ.2 లక్షల 16 వేల కు మహమ్మద్ సర్వర్ దక్కించుకున్నారు. కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి ,వెటర్నరీ అధికారి డాక్టర్ గోపాల్ రావు , సానిటరీ సూపర్వైజర్ భాస్కర్, సుపరిండెంట్ దేవేందర్, జూనియర్ అసిస్టెంట్ స్వర్జన్, రాజు సిబ్బంది అనిల్ తదితరులు పాల్గొన్నారు.







# జయశంకర్ ఉద్యానవనంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని జయశంకర్ ఉద్యానవనంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి సుభాష్ కాలనిలోని ఆచార్య జయశంకర్ ఉద్యాన వనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.ఉద్యానవనంలోని ఓపెన్ జిమ్, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన ఆట వస్తువులను పరిశీలించారు. పిల్లల ఆటవస్తువులు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో కొత్త ఆటవస్తువులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓపెన్ జిమ్ ప్రాంగణంలో వేసిన రబ్బరు టైల్స్ పాడైపోయాయని వాటిని మార్చాలని, ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఉద్యానవనంలో మొక్కల పెంపకాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్వహణ బావుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జయశంకర్ ఉద్యానవనం అభివృద్ధికి కావలసిన ప్రతిపాదనలు రూపొందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, పట్టణ ప్లానింగ్ అధికారి సునీల్



తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మెళకువలు పాటిస్తే లాభసాటిగా సాగు

### నాణ్యమైన దిగబడులు, అధిక ధరలు పొందాలంటే

### శాస్త్రీయ విధానాలను పాటించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి

నర్సంపేట్, డిసెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: రైతులు పండించిన పంటపై మెళకువలు పాటిస్తే ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ధర దక్కి సాగు లాభసాటిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. శనివారం వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ రైతు వేదిక వద్ద మిరప కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన రైతు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పంట పండించిన రైతన్నలు కోతల సమయంలో కూడా తప్పనిసరిగా కొన్ని మెళకువలు పాటించాలని, లేనిచో తాలు అధికంగా వచ్చి నిల్వలో అఫ్లోటాక్సిన్స్ వల్ల నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ సమస్యలను అధిగమించి, నాణ్యమైన దిగుబడులు, అధిక ధర పొందాలంటే కోతలు, అనంతరం కాయలు ఆరబెట్టే సమయంలో కూడా శాస్త్రీయ విధానాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మిరప పంట సాగు చేసిన రైతులు పంట కోత తరువాత ఎండలో ఆరబెట్టి నాన తాప రవాణా ప్రకారం కాల పరిమాణం రంగు ఆధారంగా గ్రీటింగ్ చేసుకొని వేరువేరుగా మార్కెట్లకు తీసుకెళ్లడం ద్వారా అధిక ధరలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు వాడే క్రిమిసంహారక మందుల విషయంలో వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పాటించడం ద్వారా ఇతర దేశాలకు







ఎగుమతి ప్రమాణాలు గల మిరప పంటను పండించవచ్చుని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు ఈ ఉద్యాన పంటలు సాగు చేయు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గాని లేదా యూట్యూబ్ల ద్వారా గాని నేరుగా రైతులు మొబైల్ కి పంపించాలన్నారు.నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మిరప పంట సాగు సీజన్ కంటి ముందు జూన్ జూలై మాసాలలో ఏర్పాటు చేయడం వలన రైతులకు పెట్టుబడి భారం తగ్గించడంతోపాటు నాణ్యతమైన దిగుబడులు సాధించి అధిక మార్కెట్ ధరలు పొందే అవకాశం ఉందన్నారు. ఉద్యానవన శాస్త్రవేత్తలు నాగరాజు, వీరన్న పాల్గొని మిరప









పంటలో పీడల నివారణ చేపట్టాల్సిన చర్యల పై కూలంకుషంగా వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ మిర్చి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓ రమాదేవి, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ ,డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల, మార్కెటింగ్ ఆధికారి సురేఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెవిలో పువ్వుతో పువ్వులతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన




ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 28 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె పంతొమ్మిదో రోజుకు చేరుకుంది. శనివారం రోజు సమ్మెలో భాగంగా వినూత్నంగా ఉద్యోగులంతా చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని రేవంత్ రెడ్డి గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షులుగా ఉండి సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాన్ని చెవిలో పువ్వు పెట్టినట్టుగా చేసి మాట తప్పకూడదని, ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్నారు గనుక వెంటనే స్పందించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, ఆలస్యమైతే ఆలోపు పేస్కేల్ మరియు ప్రభుత్వ ఉద్యోగుల వలె సిసిఎల్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేయాలని, పిటిఐలకు 12 నెలల వేతనం, ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5లక్షలు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, 61 సం.లు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బంజారా ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు సోమానాయక్, ఆల్ పెన్షనర్స్ ములుగు జిల్లా జనరల్ సెక్రెటరీ దేవ్ సింగ్, కోశాధికారి బాలు నాయక్, మాజీ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పోరిక రవీందర్, ములుగు జిల్లా సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ పోరిక శ్యామల నాయక్, బంజారా ఐక్యవేదిక సభ్యులు కొర్ర రాజన్న, అజ్మీర భావ్ సింగ్ లు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, స్వప్నలత, ప్రవీణ్, దేవేందర్, సుబ్బారెడ్డి, తిరుమల, చందన, స్పెషల్ ఆఫీసర్లు భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని, వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి, రమణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన ఎస్ఈకు కాంగ్రెస్ నాయకుల వినతి

వాజేడు డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులను ఎన్ హెచ్ ఎస్ ఈ మోహన్ ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామం నుండి చెరుకూరు గ్రామం వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వాజేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దూల పురం చీకుపల్లి పెద్ద గొల్లగూడెం గ్రామాల వద్ద గోదావరి ముంపు ప్రాంతం కావడంతో నేషనల్ హైవే రోడ్డును ఎత్తు పెంచి నిర్మించాలని అదేవిధంగా చీకుపల్లి ఇసుక వాగు బ్రిడ్జిని తొలగించి ఎత్తైన బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. అదే విధంగా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇల్లులు కోల్పోతున్న వారికి కొంచెం తగ్గించి రోడ్డు విస్తరణ పనులు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ ప్రాంత ప్రజలు తెలియజేసిన వివరాల ప్రకారమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆయన వెంట నేషనల్ హైవే ఈ ఈ మనోహర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు నాగారం మాజీ సర్పంచ్ చల్లడి ఆదినారాయణ పిఏసిఎస్ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు మైనార్టీ నాయకులు ఎస్.కె ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



రాయపర్తి, డిసెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని దరియా తండా గ్రామానికి చెందిన తేజవత్ అనిత ఇటీవల అనారోగ్యంతో భాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోగా ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులైన అనిత కు శనివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తేజావత్ సంతోష్ నాయక్, తేజావత్ బావు సింగ్ నాయక్,తేజావత్ సోమన్న నాయక్,దేవెందర్ నాయక్, తేజావత్ రాజేందర్ నాయక్, భిక్షం నాయక్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాస్త కబ్జాలో ఉన్న రైతులకు పట్టాలు, రైతుబంధు వర్తింపజేయాలని

## తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

గోవిందరావుపేట, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య) : కాస్త కబ్జాలో ఉన్న రైతులందరికీ హక్కులు కల్పించాలని రైతుబంధు వర్తింపజేయాలని పట్టాలు ఇవ్వాలని రైతులు ఆందోళన బాట పట్టారు. మండలం కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున ఆందోళన, ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం నాయకుడు తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గోవిందరావుపేట మండలంలో వంద లాది మంది రైతులకు పట్టాలు లేక, ప్రభుత్వ పథకాలు వర్తించక బ్యాంకు రుణాలు రాక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో కాస్తు కాలం తీసేయడం వల్ల అనేక మంది రైతులు అయోమయంలో పడ్డారు. అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు న్యాయం చేస్తానని పోడు భూములకు పట్టాలిస్తారని వాగ్దానం చేసింది. ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దాన మేరకు మండలంలో ఎంజాయ్మెంట్ సర్వే చేసి కాస్తు







కాలంలో ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలని వారికి రైతు భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి తెచ్చి భూస్వాములకు గుట్టలకు, చెట్లకు రైతుబంధు తీసుకున్నారని వాస్తవంగా కౌలు రైతులకు, పేద రైతులకు రైతుబంధు వర్తించలేదని పేర్కొంటూ ఇప్పుడు ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో అర్హులైన పేద రైతులకు పోడు కౌలు రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. అందుకోసం మండలంలోని రైతులందరికీ పట్టా రైతుబంధు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఢిల్లీ రైతుల పోరాట తరహాలో ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గుండు రామస్వామి, రామచంద్రారెడ్డి, సోమ మల్లారెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, పిఎసిఎస్ డైరెక్టర్ కన్నోజు సదానందం, మహేందర్, మారబోయిన సారయ్య, కడారి నాగరాజు, గుండు లెనిన్, పల్లపు రాజు, ముమ్మిడి ఉపేంద్ర చారితో పాటు 200 మంది రైతులు పాల్గొన్నారు.

# క్రీడల తో శారీరక, మానసిక ఉల్లాసం



### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

### ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

రాయపర్తి,డిసెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య):క్రీడలతోనే శారీరక,మానసిక ఉల్లాసం లభిస్తుందనీ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దారుడ్యానికి దోహదపడతాయని అన్నారు.క్రీడలలో గెలుపోటములు సహజమని అన్నారు.ప్రతి ఓటమి గెలుపు నాంది పలుకుతుందనీ,పోటిల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, గాదె రవీందర్ రెడ్డి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,ముద్రబోయిన సుధాకర్, పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, ఐత రవి, ఎండీ మన్నాను,తదితరులు పాల్గొన్నారు.



# భక్త సమ్మేళనానికి హాజరైన పర్వతగిరి సమితి సభ్యులు



పర్వతగిరి (డిసెంబర్ 28 )సూర్య న్యూస్: శ్రీరామకృష్ణ-వివేకానంద బావ ప్రచార పరిషత్ తెలంగాణ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మాధురి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆరవ భక్త సమ్మేళనానికి వరంగల్ జిల్లా పర్వతగిరి శ్రీ రామకృష్ణ సేవా సమితి బాద్యులు శనివారం హాజరయ్యారు. శని, ఆదివారాలలో నిర్వహించిన భక్త సమ్మేళనంలో పర్వతగిరి బాధ్యులు పాల్గొని 2024 సంవత్సరంలో పర్వతగిరి మండలంలోని వివిధ స్కూళ్లలో పది ఆదివారాల పాటు బాల సంస్కార్ కార్యక్రమ నిర్వహణ, పర్వతగిరి బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం , అదేవిధంగా స్వామి వివేకానందుని భావాలను ప్రచారం చేసే కార్యక్రమంలో భాగంగా వివేకానందుని సాహిత్యాన్ని విద్యార్థులకు అందజేసిన నివేదికను భావ ప్రచార కన్వీనర్ దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మకు పర్వతగిరి శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు చింతపట్ల సురేంద్రరావు, బాధ్యులు చిదురాల వేణుగోపాల్, బోనగిరి కుమారస్వామి, శ్రీనివాస్ తదితరులు సమ్మేళనంలో అందజేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన పర్వతగిరి ప్రెస్ మిత్రబృందం

పర్వతగిరి (డిసెంబర్ 28) సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలోని రోల్లకల్ గ్రామానికి చెందిన మేడిశెట్టి మంజుల కీర్తిశేషులు ప్రభాకర్ దంపతుల ప్రధమ కుమారుడు సుమంత్ వివాహము నందినితో గురువారం హైదరాబాదు, కేశవ నగర్ బోడుప్పల్ లోని మా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన విషయం తెలిసిందే. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలోని గాయత్రి గార్డెన్లో రిసెప్షన్ కార్యక్రమంలో పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు మండల అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఈసి కందికొండ రాజు, మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సంతోష్ కుమార్, ముఖ్య సలహాదారు ఇస్లావత్ దేవేందర్, ఈసీ మెంబర్స్ ఎండి రఫీ, భూక్య ప్రవీణ్ కుమార్ తదితర పత్రికా మిత్రులు పాల్గొన్నారు.



# ప్రజలకు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టు పని చేయాలి

### వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసీపీ అంబటి నరసయ్య





వర్ధన్నపేట,28డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): ప్రజల్లో పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగా పని చేయాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ను ఏసీపీ నరసయ్య తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది కిట్లను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ తనిఖీల్లో పెండింగ్ కేసులు,నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల వివరాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు,కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు,వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలు, పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు ప్రజాసేవ చేయడానికి ముందు ఉండాలి సూచించారు.పోలీస్ స్టేషన్ కు పిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులను గౌరవిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్,ఎస్ఐ లు భూక్యా చందర్,మెరుగు రాజు గౌడ్,పోలీస్ కానిస్టేబుళ్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలి

## దేశ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దిన గొప్ప ఆర్థిక వేత్త

## మాజీ ఉప ముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్28,మేజర్ న్యూస్(సూర్య):నేడు భారత దేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది అంటే దానికి కారణంమన్మోహన్ సింగ్ అనిమాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ అజాత శత్రువని అలాంటి మహనీయున్ని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు మన్మోహన్ సింగ్ గురించి పొగుడుతున్న తీరును చూస్తే ఆయన ఎంతటి మహానుబావుడో తెలుస్తుందన్నారు. దేశంలో అన్ని పార్టీల నాయకులు రాజకీయాలకు అతీతంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నారన్నారు. ఆయన ఆర్బీఐ గవర్నర్ గా, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా దేశానికి ఆయన అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. నేడు భారత దేశం ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప ఆర్థిక వేత్త అని పేర్కొన్నారు. నీతి, నిజాయితీకి మారు పేరని సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. అలాంటి మహనీయునికి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారత రత్నా అవార్డు ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఆయనకు తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉందని, అయన ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ సమాజం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ మారజోడు రాంబాబు,వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి, మారపాక వసంత్,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్ సెల్ మండకాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,పురుమాని రజాక్ యాదవ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్, మండలాధ్యక్షుడు రాపోలు శివచరణ్ రెడ్డి,జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న, నీల గట్టయ్య,బూర్ల శంకర్, పోలేపెల్లి రంజిత్ రెడ్డి,గాదేపాక సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్

నర్సింహుల పేట డిసెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్. పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్. శనివారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ పలు రికార్డు లను పరిశీలించి బ్యాట్మెంటన్ కోర్టును ప్రారంభోత్సవం చేసి ఉల్లాసంగా బ్యాట్మెంటన్ ఆడి మొక్కలు నాటారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ సైబర్ నేరగాండ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న సైబర్ నేరగాండ్ల చేతికి చిక్కి ఖాతా ఖాళి చేసుకోవడం తప్పదని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మండలంలోని అసాంఘిక శక్తులు గాని ప్రభుత్వ నిషేధిత పదార్థాలు గాని అమ్మిన కొన్న ఎంతటి వ్యక్తికైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ జగదీష్, స్థానిక ఎస్ఐ సురేష్, ఏఎస్ఐలు వెంకన్నలు, కృష్ణ, సంతు, రమేష్, రవీందర్, రమేష్, విజయ్,మహేష్ తదితరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









## రేగొండలో ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలు

రేగొండ,డిసెంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు ను పురస్కరించుకొని శనివారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ శతజయంతి సందర్భంగా ఆరు రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా రేగొండ మండలంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. తదనంతరం సిపిఐ సీనియర్ నాయకులు గుంట చంద్రమౌళి మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 26 డిసెంబర్ 1925లో కాన్పూర్ లో నిర్మాణం జరిగింది దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి సంపూర్ణ స్వతంత్ర ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని, కాన్పూర్ లో కమ్యూనిస్టులపై బ్రిటిష్ వారు అనేక కేసులు పెట్టిన కూడా వాటిని ఎదిరించి కమ్యూనిస్టులు స్వతంత్ర ఉద్యమంలో లక్షలాదిమంది కమ్యూనిస్టులు పాల్గొన్న చరిత్ర అన్నారు. స్వతంత్ర అనంతరం కూడా కమ్యూనిస్టు పార్టీ అనేక ప్రాంతాలలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించి పేద ప్రజల అండగా కమ్యూనిస్టు పార్టీ నిలిచింది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు రక్తాన్ని చిందించి ప్రాణాలర్పించి లక్షలాది ఎకరాలు పేద ప్రజలకు పంచడం, అనేక సమస్యల పట్ల పోరాటం నిర్వహిస్తూనే ఉందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నేటికీ పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తూనే ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్ రేగొండ మండల కార్యదర్శి పెంట రవి, అన్నారపు రాజేందర్, చిగురుమామిడి మోహన్, కూరాకుల లలిత, భాగ్య, రాజమ్మ, కుడారి భవాని, ఎడ్ల రాజయ్య ,కర్రు రఘుపతి , సాదు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దెలు చెల్లించని షాపులు కూల్చివేత

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం టీజీ ఆర్టీసీ బస్సు షాపింగ్ కాంప్లెక్స్ లో పది నెలలుగా అద్దెలు చెల్లించకుండా షాపులు నిర్వహిస్తూ న్న 10 కి పైగా షాపులను ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య శనివారం జెసిబితో కూల్చి వేశారు. వివరాలు ఇలా ఉన్నాయి... వెంకటాపురం ఆర్టీసీ బస్ స్టేషన్ స్థలం సుమారు రెండు ఎకరాల 30 సెంట్లు దేవాదాయ శాఖ రెండున్నర దశాబ్దాల క్రితం ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణం కొరకు ప్రభుత్వ కొనుగోలు చేసింది. ఈ స్థలం ఆర్టిసిది కాదని, న్యాయస్థానంలో కేసు వేశారు. కోర్టు లో కేసు పేరు చెప్పి మధ్యలో అద్దెలు మాకే కట్టండి అంటూ డబ్బులు వసూల్లు చేశారని వ్యాపారులు అధికారులుకు తెలిపారు. ఒకపక్క ఆర్టీసీ, మరోపక్క మరొకరు అద్దెల కోసం వేధింపులు చేరని మొర పెట్టు కున్నారు. అయితే కోర్టు తీర్పు ఆర్టీసీకి అనుకూలంగా రావడం తో, అద్దెలు చెల్లించని షాపుల దుకాణాలను శనివారం ఆర్టీసీ అధికారులు జేసిబితో తొలగిం చారు. 10 లక్షల రూ. బకాయిలు పేరుకు పోయాయ ని ఆర్టీసీ అధికారులు మీడియాకు తెలిపారు. ఏజెన్సీ గిరిజన సంక్షేమ చట్టాల ప్రకారం ఆర్టిసి షాపింగ్ కాంప్లెక్సు గిరిజనులకే టెండర్లు ఇవ్వాలనే నిబంధనలు అమలులో ఉండగా, ఆర్టీసీ అధికారులు భద్రాచలం






డిపో, ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆధ్వర్యంలో టెండర్ నోటిఫికేషన్ ద్వారా వేలం పాటలు నిర్వహించారు. 21 షాపులకు గాను 10 షాపుల వారు గత పది నెలలుగా ఆర్టీసీకి అద్దేలు చెల్లించక పోవడంతో , షాపులు ఆర్టీసీవి కావని సుమారుపదకొండు లక్షల రూపాయలు పైగా షాపులు అద్దెలు బకాయిలు పేరుకుపోయాయి. ఆర్ధిసీ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన అద్దెలు చెల్లించకపోవడంతో, ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలపై ఖమ్మం ఆర్టీసీ రీజనల్ మేనేజర్, భద్రాచల ఆర్టీసీ డిపో మేనేజర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్, ఆర్టీసీ సెక్యూరిటీ పోలీసు విభాగం సుమారు 70 మంది సిబ్బంది వెంకటాపురం చేరుకొని షాపుల కూల్చివేత పనులను రాత్రి పొద్దుపోయే వరకు చేపట్టారు. మరి కొంతమంది వ్యాపారులు తమ సామానులు షాపుల నుండి తీసివేస్తామని తెలపగా రెండుగంటల సమయం ఇచ్చారు. షాపులను నుండి సామాన్లు తీసుకువెళ్లిపోగా, ఆర్టీసీ అధికారులు జెసిబి ద్వారా షాపులను కూల్చివేశారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుకు సమస్యను అధికార పార్టీ నేతలు వివరించడం జరిగింది పేరుకుపోయిన బకాయిలు చెల్లించడం లేదని, ఉన్నతాధికారి ఆదేశంపై ఆయా షాపులను తొలగించి తిరిగి ఆర్టీసీ నియమ నిభందనల ప్రకారం టెండర్ నోటిఫికేషను ద్వారా మిగిలిన షాపు లను కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర, భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి, సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ ఆర్. రోహిజీ, సి.ఐ. గౌతమి, ఎస్.ఎం. వెంకన్న, ఖమ్మం ఆర్.ఎం.పరిదిఆర్టీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వెంకటాపురం సివిల్ పోలీస్ ఎస్ఐ తిరుపతిరావు పోలీస్ సిబ్బంది ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు






## పేద ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

### గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందారపు లక్ష్మణ్ రావు



మంగపేట, డిశంబర్ 28, సూర్య(మేజర్ న్యూస్):పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని రమనక్కపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందారపు లక్ష్మణ్ రావు అన్నారు. శనివారం ఆ గ్రామానికి చెందిన బట్టనిర్మలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు 60 వేల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన ప్రతీ పథకాన్ని పేదలు, బడుగు బలహీన వర్గాలు అందిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి సింగిల్ విండో డైరెక్టర్ కోడంబాలక్రిష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివరావు, గ్రామ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుమ్మల మల్లికార్జున్, మండల నాయకులు మంచర్ల రాంబాబు, కొంకతి వెంకన్న, గుమ్ముల తిరుమలరావు, మాటూరి గౌరయ్య, తోకల జేజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న జర్నలిస్ట్ వెంకట సమ్మయ్య

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్ సూర్య): గత మూడు దశాబ్దాలకు పైగా వివిధ పత్రికలలో సంచలనాత్మక కథనాలు అందించిన సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి వెంకట సమ్మయ్య గౌడ్ కు అరుదైన పురస్కారం లభించింది. శనివారం హైదరాబాదు ఏసియన్ వేదిక కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి న్యూఢిల్లీ సంస్థ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా సీనియర్ జర్నలిస్టు రచయిత తాళ్లపల్లి వెంకట సమ్మయ్య గౌడ్ కు డాక్టర్ రేటు ప్రదానం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన సమ్మయ్య గౌడ్ గ్రామీణ ప్రాంతం నుంచి అంచలంచెలుగా ఎదిగి ఎన్నో సమాజ శ్రేయస్సుకు, మానవతా కోణంలో అనేక వార్త కథనాలను అందించిన ఘనత దక్కింది. గత 2022లో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతీయ సేవారత్న అవార్డును సైతం అందుకున్నారు. కవితలు ,కథనాల నూతన ఒరవడిలో చూపిన ప్రత్యేక కృషికి అప్పటి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి చేతుల మీదుగా 2018 జూన్ 2న జిల్లా కలెక్టర్ , ఎస్పీ ల సమక్షంలో అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గణపురం కోటగుళ్ల




కాకతీయ కళాక్షేత్రంపై రాసిన ప్రత్యేక కథనానికి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చే ప్రశంసలు అందుకున్నారు. గౌరవ డాక్టరేట్ దక్కడం పట్ల సమ్మయ్య గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు.

# గొప్ప ఆర్థిక సంస్కర్త మన్మోహన్ సింగ్

## మాజీ ప్రధాని అంత్యక్రియల్లో వద్దిరాజు రవిచంద్ర



వరంగల్ ప్రతినిధి డిసెంబర్28 మేజర్ న్యూస్ (సూర్య)భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర. శనివారం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు తో కలిసి హాజరై ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఆధునిక భారత నిర్మాత మన్మోహన్ సింగ్ గురువారం మృతి చెందగా,ఆయన అంత్యక్రియలు ఢిల్లీ నిగాంబోధ్ ఘాట్ వద్ద దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రాజిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల రూరల్ డిసెంబర్ 28 మేజర్ న్యూస్: కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నడికూడ మండలం పుల్లిగిల్ల గ్రామ బిఆర్ఎస్ నాయకులు నల్ల రాజిరెడ్డిని శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## మేయర్ ను కలిసిన ఉద్యానవన అధికారి

## హార్టికల్చర్ అధికారిగా బాధ్యతల స్వీకరణ



వరంగల్ ప్రతినిధి డిసెంబర్28 మేజర్ న్యూస్ (సూర్య)బల్దియా ఉద్యానవన అధికారిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మారెడ్డి శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు



## కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్

## మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

కేసముద్రం,డిసెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): భారత దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక సంస్కర్త అని, ఆయన జీవితం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు.కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శనివారం దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి యాకాంతం గౌడ్ పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..దేశ ఆర్థిక వ్యవస్థ దశ మార్చి అగ్రదేశాల సరసన భారత్ ను నిలబెట్టిన ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అని అన్నారు.దేశ సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నేత మన్మోహన్ సింగ్ అన్నారు. ఆర్థిక రంగాన్ని అభివృద్ధి పరచడమే కాకుండా సగటు పౌరుడి సంక్షేమం కోసం మన్మోహన్ సింగ్ చేసిన కృషి వల్లే భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదిగిందని కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలం బాట పట్టిన చర్లపల్లి విద్యార్థులు





## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచ్ చాడ..

పరకాల రూరల్ డిసెంబర్ 28 న్యూస్:నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నో బ్యాగ్ డే సందర్భంగా క్షేత్ర పర్యటనలో భాగంగా పొలం బాట పట్టారు. వరి నాటు వేస్తున్న పొలంలోకి వెళ్లి విద్యార్థులు నాటు వేసే విధానాన్ని పరిశీలించారు. నారు వేసే విధానం వరి పంట గురించి అక్కడ వరి నాటుతున్న రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. క్షేత్ర సందర్శనలో అన్నదాతలు విద్యార్థులతో మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతన్న అంటారు. పిల్లలు. మా కష్టం చూస్తే మీరు తట్టుకోలేరు కుటుంబమంతా పొద్దస్తమానం కష్టపడితే పంట చేతికి వచ్చేది నమ్మకం ఉండదు. దుక్కి దున్నింది మొదలు అన్ని పనులు వాతావరణం మీద ఆధారపడి పని చేయాల్సిందే. ప్రభుత్వ సహాయం అందిన అది మాకు సరిపోదు. ఎందుకంటే పెట్టుబడి పెరిగింది ఎరువులు, మందుల రేట్లు పెరిగాయి. మా ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రాణాంతకమైన మందులను చేనుకు వాడుతున్నాం అయినా ఏదో ఒక చీడ మా పంటను నాశనం చేస్తూనే ఉంటుంది. పంట చేతికి వచ్చే సమయానికి కాలం అనుకూలించక వర్షం పడితే మా పంట అంతా నీటిపాలే. మాకు కన్నీళ్లే మిగులుతాయి. పండించిన పంటకు తగిన రేటు కూడా మార్కెట్లో దొరకదు ప్రతి కాడ మమ్మల్ని మోసం చేసే వాళ్లే ఎక్కువ మా పంటకు మేము రేటు నిర్ణయించుకునే పరిస్థితి లేదు. అందుకే ఇలాంటి పరిస్థితి బిడ్డలకు రావద్దు అని మా పిల్లల్ని వ్యవసాయ పనులకు రానివ్వడం లేదు. మీరు మంచిగా చదువుకోండి ఎదగండి ఉన్నత ఉద్యోగాలు సంపాదించండి అమ్మ నాయనను మంచిగా చూసుకోండి ఎంత నష్టం వచ్చిన ఎంతో కష్టం ఉన్న ఇంకా మీరు వ్యవసాయం ఎందుకు చేస్తున్నారని మీ పసి మనసులకు అనిపించొచ్చు కానీ మేము పండించిన పంట ద్వారా నలుగురి పొట్ట నిండుతుంది అనే తృప్తి మాకుంది అదే కాకుండా ఈ పనిని విడిచిపెట్టి వేరే పని చేయలేము భూమిని నమ్ముకున్న వాళ్ళం భూమి బ్రతికిస్తుందని ఆశగా ముందుకు వెళుతున్నాం. అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా.కంచు రాజకుమార్ , అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ.నందిపాటి సంధ్య మరియు విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

# బ్రిటిషర్ల చెరనుండి భరతమాతను విముక్తి చేసిన పార్టీ కాంగ్రెస్



### డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ

### ఘనంగాకాంగ్రెస్ పార్టీ140 వఆవిర్భావవేడుకలు

నెల్లికుదురుడిసెంబర్ 28మేజర్ న్యూస్(సూర్య) బ్రిటిషర్ల చెరనుండి భరతమాతను విముక్తి చేసినది కాంగ్రెస్ పార్టీ అని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ140వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచుతూ సంబరాలుచేసుకున్నారు. అనంతరంమాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ తో కలిసి డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశంలో రాష్ట్రంలోవిశేష అభివృద్ధి జరిగిందని,1885 డిసెంబర్28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు.ఆ రోజుల్లోబ్రిటిష్ వారికిప్రజలకు మధ్య వారధిగాఉంటూప్రభుత్వ విధానాలను ప్రజల దృష్టికితీసుకెళ్లి,ప్రజల సమస్యలనుప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంజరిగిందని అన్నారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత,స్వాతంత్రం సాధించిన పార్టీగా అధికారంలోకి వచ్చిసుదీర్ఘకాలంభారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ,కులమత ప్రాంతాలకుఅతీతంగా కాంగ్రెస్ పార్టీ భారతదేశాన్ని అభివృద్ధి చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనితెలంగాణ ప్రజలందరూతెలంగాణ రాష్ట్రంఇచ్చిన సోనియా గాంధీకికృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలనప్రతి పేదవాడికి అందేలాగొప్ప సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పట్టణ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లుతూల నరేందర్,మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి,ఓబిసి మండల అధ్యక్షులు ఆకుల నర్సయ్య,నాయకులు జంగ వంశీ,వెన్నం క్రాంతి రెడ్డి,పెరుమాండ్ల సమరం భాయ్,బానోతు రమేష్, మంగీలాల్,చెన్నబోయిన శ్రీనివాస్,గొట్టిముక్కుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి

### టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య.



కొత్తగూడ, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్ ( సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్లుగా ఉపాధ్యాయులు విధులు నిర్వహించి అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది అని సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య పేర్కొన్నారు.శనివారం నాడు కొత్తగూడ మండల కేంద్రం లోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సాంబయ్య మాట్లాడుతూ సర్వే పూర్తి అయి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు సర్వేలో పాల్గొన్న సిబ్బందికి రెమ్యూనరేషన్ చెల్లించలేదు.ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలన్నారు. అలాగే మండల అభివృద్ధి అధికారులు సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలని, సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయుల జాబితాను మండల విద్యాశాఖ అధికారి కి అందించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తీగల రమేష్, మేడ నరసింహారావు, మండల కమిటీ సభ్యులు యాదగిరి, సూర్యనారాయణ,రవి పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణ కమిటీ సమావేశం




### విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరం

### జడ్పీహెచ్ఎస్ గూడూర్ ఇంచార్జ్ అనిల్ కుమార్

కమలాపూర్ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం గూడూరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆడపిల్లల రక్షణ గురించి, వారికి ఎదురవుతున్న సమస్యల గురించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో, ప్రభుత్వాలు ఆడపిల్లల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి, సఖి వన్ స్టాప్ సెంటర్ అందిస్తున్న సేవల గురించి, ఆడపిల్లల హక్కుల గురించి లీగల్ కౌన్సిలర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆడపిల్లల భవిష్యత్తుకు సంబంధించి సమాజంలో ఇబ్బంది కలిగించే పరిస్థితులపై డ్రాయింగ్ కాంపిటీషన్, ఎస్సే రైటింగ్, స్పీచ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జడ్పిహెచ్ఎస్ గూడూరు ఇన్చార్జ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమైనదో క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమైనదని విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవడం వల్ల సమస్యలను అధిగమించవచ్చని, సమాజంలో బాలురు బాలికలు అనే తేడా ఏమీ లేదని బాలబాలికలందరూ సమానమేనని అన్ని రంగాల్లో సమాన హక్కులు అందరికీ లభిస్తున్నాయని ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ సిసి భోగి శ్రీలత, సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, భారతి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జయ, సంధ్యారాణి, లలిత, శ్రీరామచంద్ర, సిద్ధార్థ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ తాటి పాముల సునీత

### -ఏజిపి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి)గా తాటి పాముల సునీత ను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన తాటి పాముల సునీత గత పది సంవత్సరాలుగా లాయర్ గా మహబూబాబాద్ కోర్టు నందు పనిచేస్తున్నారు.ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులలోమహబూబాబాద్ జూనియర్ సివిల్ జడ్జిస్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ తాటి పాముల సునీత ను ప్రభుత్వం నియమించడంతో శుక్రవారం ఆమె వీధుల్లో చేరారు.గత పది సంవత్సరాలుగా అనేకమంది నిరుపేదలకు ఎన్నో విధాల ఆదరిస్తూ తన వంతు సాయంగా ఉచితంగా అనేక కేసులను పరిష్కరించారు. రాబోవు కాలంలో తన వంతు బాధ్యతగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తన వంతు బాధ్యతగా సేవ చేయడమే తన కర్తవ్యం అంటు మీడియాకు తెలిపారు.ఇంత చిన్న వయసులోనే ప్రభుత్వం తనను గుర్తించి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ న్యాయవాదులకు,తోటి కోర్టు కార్యాలయ ఉద్యోగులకు శుభాకాంక్షలు అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,స్నేహితులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు,బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు తాటి పాముల సునీతను అభినందించారు.

# భారతీయ జనతా పార్టీలో భారీగా చేరికలు

### యువత రాజకీయాల్లోకి రావాలి

### డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట,డిసెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట నియోజకవర్గంలో చెన్నారావుపేట మండలం కాల్ నాయక్ తండ నుండి యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు అధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు గుగులోత్ నరేష్, బానోత్ రవి, బానోత్ రమేష్ లను బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారం బిజెపిదే అని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని నర్సంపేట గడ్డమీద



భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకేస విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ బిజెపి నాయకులు అబ్బరబోయిన రాజు, ప్రవీణ్, గార్లు పార్టీ నాయకులు, యువ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే దేశభక్తులు.. మత ఉన్మాదులు దేశద్రోహులు






### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

### వరంగల్ లో కదం తొక్కిన కామ్రేడ్స్

### వరంగల్ లో ఘనంగా సిపిఐ శత జయంతి ర్యాలీ

వరంగల్ , డిసెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య,దేశంలో కమ్యూనిస్టులే నిజమైన దేశ భక్తులని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా వరంగల్ నగరంలోని రైల్వే స్టేషను నుండి వరంగల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో మతాలు, కులాల మధ్య విబేధాలు సృష్టిస్తున్న మతోన్మాదులు దేశ ద్రోహులని అన్నారు. సమ సమాజ నిర్మాణమే సిపిఐ ధ్యేయం అన్నారు. అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టుల పోరాటం చేస్తున్నారని అన్నారు. అంతరాలు లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా సిపిఐ పనిచేస్తుందని అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు కావస్తున్నదని, ఈ 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో ఎన్నో పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు ఘనత సిపిఐకే దక్కిందన్నారు. అంతేకాకుండా స్వాతంత్రమే ధ్యేయంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని, నిలువ నీడలేని ఎంతో మంది పేదలకు భూములు ఇండ్ల స్థలాలు ఇప్పించారని అన్నారు. వరంగల్ జిల్లాలో వేలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐ దేనని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాషు మియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ,అక్కపల్లి రమేష్, వీరగోని శంకరయ్య, కందిక చెన్నకేశవులు, గడ్డం యాకయ్య,ఓర్సు రాజు, ఎండి అక్బర్,మేడిది అశోక్, తాళ్లపల్లి జాన్ పాల్,పరికరాల రమేష్, జన్ను రవి, ఆరె రాజు, శరత్, మస్క సుధీర్,చింత కింది కుమారస్వామి ,అయిత యాకుబ్, పాలక కవిత ,గోవర్ధనా చారి తదితరులు పాల్గొన్నారు.

### చింత కుమార్ కేసును నీరుగారిస్తే ఆందోళన తప్పదు

### -ఎస్సీ ఎస్టీ కేసును తప్పు తోవపట్టించాలని రాజకీయ కుట్ర!

### -బాధితులపై కౌంటర్ కేసు పెట్టే ప్రయత్నాలు విరమించుకోవాలి!

### -న్యాయం కోసం దళిత సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలి!

### -ఏబిఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్




వరంగల్ ప్రతినిధి డిసెంబర్28 మేజర్ న్యూస్ (సూర్య)నిరుపేద దళితుడైన చింత కుమారస్వామి ఇంటిపై దాడి చేసి కులం పేరుతో దూషించి,బండ గొట్ట వద్దని బలవంతంగా కాళ్లు మొక్కించుకున్న వడ్డర కులస్తులను చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని దళిత సంఘాల నాయకులు అన్నారు.చింత కుమార్ కేసు ను నీరుగార్చే ప్రయత్నం చేస్తే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ హెచ్చరించారు.శనివారం బాధిత కుటుంబ సభ్యులతో మట్టేవాడ ఏసిపి నందిరాం నాయకును కలిసి మాట్లాడారు.అనంతరం వారు మాట్లాడుతూ నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినప్పటికీ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి బాధితులపై కౌంటర్ కేసు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని విరమించుకోవాలని కోరారు.దళిత సంఘాలన్ని బాధితుడికి న్యాయం జరిగే వరకూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్,దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ నాయకులు చాడ ప్రదీప్,పోలేపాక మల్లేశం,కొలిపాక రమేష్, లింగాల రాజన్ బాబు, మోరే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేరే పాఠశాల ఉపాధ్యాయులను కేజీబీవీకి పంపవద్దు

### డిటిఎఫ్ మండల అధ్యక్షుడు రాజు



నెల్లికుదురు డిసెంబర్ 28 మెజర్ న్యూస్(సూర్య) వివిధ ప్రభుత్వ పాఠశాలలోపనిచేస్తున్న ఉపాధ్యాయులనుకేజీబీవీ,మోడల్ స్కూల్ లకు పంపవద్దని డి టి ఎఫ్ మండల అధ్యక్షుడు మండల అధ్యక్షులు రాజు అన్నారు.శనివారం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ కిందకేజీబీవీ పాఠశాలలు మండల వనరుల కేంద్రం ఎంఆర్సిలో కాంట్రాక్టు పద్ధతిలోపనిచేస్తున్న ఉద్యోగులు గత 20 రోజులుగా సమ్మె చేస్తున్న కారణంగావారి స్థానంలోప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను పంపవద్దని ప్రభుత్వాన్ని కోరారు.సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయఉద్యోగులన్యాయమైన సమస్యలనుపరిష్కరించి, సమ్మె విరమింప చేయలని ప్రభుత్వాన్నికోరారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ పెరుమాండ్ల యాదగిరి,డిటిఎఫ్ సభ్యులుఎం కుమారస్వామి, రమేష్,అమర్ తదితరులు ఉన్నారు.

# పులి తిరుగుతున్న ప్రాంతాల్లో అటవీ శాఖ







### పులి సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -కొత్తగూడ ఎఫ్ ఆర్ ఓ వజహత్

కొత్తగూడ డిసెంబర్ 28 (మేజర్ న్యూస్ (సూర్య)గత కొన్ని రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనీ అటవీ ప్రాంతాలలో కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో కొత్తగూడ ఎఫ్ఆర్ఓ వజహత్ ఆధ్వర్యంలో శనివారం నాడు తిమ్మాపురం, ఆదిలక్ష్మిపురం, ఎంచగూడెం, కోనాపూర్, ఓటాయి ,సాదిరెడ్డిపల్లి అటవీ ప్రాంతాల్లో డిఆర్ఓ కరుణ, సెక్షన్ ఆఫీసర్లు రాజేష్, పద్మారావు, లతో కలిసి పులి కదలికలపై క్షున్నముగా పరిశీలిస్తూ,ప్రజలను అప్రమత్తం చేసిన అటవీ శాఖ అధికారులు.ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ వజహత్ మాట్లాడుతూ.

పులి రాత్రి వేళల్లో తెల్లవారు ఝామున సంచరించే అవకాశం ఉన్నందున,నాలుగు కాళ్ల జంతువులనే ఎక్కువగా ఆహారంగా తీసుకుంటుందని, అందువల్ల పులి సంచరించే ప్రాంతాల్లో ప్రజలు రాత్రివేళల్లో ఆరు బయట సంచరించకుండా జాగ్రత్తలు పాటించాలి...పులి సంచరించిన గ్రామాల అటవీ ప్రాంతం, పరిసర గ్రామాల్లో అధికారులు విస్తృతంగా పర్యటించి వాటి పాద ముద్రలు పరిశీలిస్తున్నాం.. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి వారికి జాగ్రత్తలు చేపట్టాలని పులి తిరిగినటువంటి ఆనవాళ్లు గానీ పులి కనబడిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని వారు కోరారు. అటవీ ప్రాంతాలలో ఆకస్మాత్తుగా మనుషుల ఉనికిని గమనిస్తే పులి దాడిచేసే అవకాశం ఉంటుందని,బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం, ప్రజలు ఆరుబయట నిద్రించడం, సంచారం లేని ప్రదేశాల్లో ఒంటరిగా తిరగడం ప్రమాదకరమని, ఒంటరిగా అడవుల్లోకి వెళ్లకూడదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు బిక్కు, ఉదయ్, వేణుగోపాల్, సతీష్, అనిమల్ ట్రాకర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలి





### 23 రోజులుగా ఆందోళన చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం

### మీ పోరాటానికి బి ఆర్ టి యు సంపూర్ణ మద్దతు

### జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట,డిసెంబర్ 28, మేజర్ న్యూస్ ( సూర్య): 23 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈరోజు వారు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి బి ఆర్ టి యు మద్దతుగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అప్పటివరకు పే స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2023 ఆగస్టు నెలలో ఇప్పటి ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షుని హెూదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఆ ఊసే లేదు అన్నారు. ప్రభుత్వ టీచర్లతో సమానంగా టెట్టు క్వాలిఫై అయ్యి బీఈడీ పూర్తి చేసి 12 సం,, ల నుండి పనిచేస్తున్నారని సమగ్ర శిక్ష ఉద్యోగులందర్నీ విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, కొత్తగా విద్యా శాఖలో నియామకాలు నిర్వహిస్తే అట్టి నియమాకంలో వెయిటేజీ ఇవ్వాలని కోరారు. గత 23 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం వీరు చేస్తున్న ఆందోళన కళ్ళకు అగుపడుతలేదా అని ప్రశ్నించారు భవిష్యత్తులో వారు నిర్వహించే ఆందోళన పోరాటాలకు పరోక్ష ప్రత్యేక సహకారం బి ఆర్ టి యు సంఘం వైపు నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పాషా నాయకులు రమేష్ రాజకుమార్ అన్నపూర్ణ కవిత రజిత తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట,డిసెంబర్ 28, మేజర్ న్యూస్ ( సూర్య):నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామానికి చెందిన రాజులపాటి మురళి-శృతి దంపతుల కుమార్తె అన్విక మొదటి పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# న్యూ డెమోక్రసీ విలీన సభకు తరలిన నాయకులు





వరంగల్ ప్రతినిధి డిసెంబర్28 మేజర్ న్యూస్ (సూర్య)సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ శనివారం హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఖిలా వరంగల్ పడమర కోట సెంటర్ నుండి సభను విజయవంతం చేయుటకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తూ దళిత మైనారిటీ ఆదివాసి పీడిత ప్రజలపై దాడులు చేస్తున్నదని ఆయన అన్నారు.పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధంగా తమ ప్రభుత్వమును ఏర్పాటు చేశామని చెప్పుకుంటూ అదే పార్లమెంటును ఉపయోగించుకొని దేశవ్యాప్తంగా ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.దేశీయంగా అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్ దోపిడి వర్గాలకు మరియు సామ్రాజ్యవాద దేశాలకు బంటుగా కేంద్ర ప్రభుత్వం మారిందని ఆయన తెలిపారు. రాజ్యాంగ,ప్రభుత్వ సంస్థలలో తన విధానాలను అమలు చేసే వ్యక్తులను నియమిస్తున్నారని ఆయన అన్నారు.అంతేగాక రాష్ట్రాల హక్కులను హరించి వేయడానికి జమిలి ఎన్నికల విధానం అమలు కోసం పార్లమెంట్లో చట్టం చేసే ప్రయత్నాలు చేస్తున్నదని ఆయన విమర్శించారు.ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకొనుటకు ఐక్య ఉద్యమాలు నిర్మాణం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు.ఈ క్రమంలోనే విప్లవకారుల ఐక్యత తక్షణ కర్తవ్యం గా భావించి 2 పార్టీలు విలీనం అవుతున్నాయని ఈ సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ జరుగుతున్నదని ఆయన తెలిపారు.హైదరాబాద్ కు తరలిన వారిలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు,గంగుల దయాకర్,ఎలకంటి రాజేందర్, ఐత యాకయ్య,ప్రజా సంఘాల నాయకులు హరిబాబు, రంజిత్,సాంబయ్య,బండి కుమారస్వామి,గద్దల ప్రభాకర్,మాదాసిరాజు, ఇనుముల కృష్ణ,సుద్దాల వీరయ్య తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు విస్తరిస్తాం.. -డిస్ట్రిక్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య ):లయన్స్ క్లబ్ సేవలు విస్తరిస్తామని పేదలకు సాయం చేయడమే లక్ష్యం లయన్స్ క్లబ్ సేవలు విస్తరిస్తామని, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు అవసరమయ్యే సేవలను క్లబ్ అందిస్తుందని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ డిస్ట్రిక్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ విజిట్‌లో భాగంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. లయన్స్‌క్లబ్ సభ్యుల సహాకారంతోనే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్%-%320 ఎఫ్‌లో 90 క్లబ్‌లకు పైగా ఉన్నాయని అందులో 3 వేలకు పైగా సభ్యులున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని జనగాం, హన్మకొండ, తొర్రూరు కేంద్రాల్లో లయన్స్ ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టు కింద అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అనునిత్యం ప్రజలకు సేవ చేయడమే లయన్స్‌క్లబ్ లక్ష్యమని, మున్ముందు సేవలను మరింత విస్తృత పరుస్తామని చెప్పారు. అనంతరం రెండు కుట్టుమిషన్లు, ఐదు సైకిళ్లు, వంద మంది నిరుపేదలకు దుప్పట్లు, పదవతరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ గైడ్‌లు, రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఆరు బెంచీలు, బాలసదనంలో పిల్లలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. వరంగల్‌లో పర్మినెంట్ ప్రాజెక్లుగా కంటి దవాఖానను ఏర్పాటు చేశామని తద్వారా త్వరలోనే సేవలను ప్రారంభిస్తామని ప్రకటించారు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆయా కార్యక్రమాల్లో రీజినల్ చైర్మన్ రామసహాయం వెంకట్‌రెడ్డి, రేవూరి రమణారెడ్డి, మునిసిపల్ చెర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, పుట్ట హరికిషన్‌రెడ్డి, అనుమాల వెంకటేశ్వర్లు, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, నూకల నర్సింహారెడ్డి, కొండపల్లి కేశవరావు, డాక్టర్‌వి. జగన్మోహన్‌రావు,కె. చంద్రశేఖర్, మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, చాడ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

**- మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన**

**- దేశం కోసం అవిశ్రాంత సేవలు అందించిన నాయకుడు మన్మోహన్ సింగ్**

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్**



కమలాపూర్ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య :- భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారతదేశానికి అవిశ్రాంత సేవలు అందించారని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ అన్నారు. శనివారం కమలాపూర్ కూరగాయల మార్కెట్ నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ అకాల మరణం తీరనిలోటని దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధి హామీ 100 రోజుల పథకం తీసుకువచ్చి పేద ప్రజల కడుపు నింపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు. దేశ ప్రజల గుండెల్లో,ముఖ్యంగా స్వరాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్,మాజీ సర్పంచ్ రాజీ రెడ్డి,యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనీష్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చేరాల రోహిత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మస్న చంద్రశేఖర్, పరశురాములు గౌడ్,పుల్ల శోభన్, సుభాష్, కృష్ణ, ఆదేపు శ్రీకాంత్, ధర్మల శ్రీకాంత్, పుల్ల వెంకటేష్, కుక్కల కుమార్, ఎంబడి తేజ, ఎండి అసిఫ్, నవీన్,మాట్ల రాజేష్, శనిగరపు దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42 శాతం వాటా కల్పించాలి






**సత్యాగ్రహ దీక్ష చేస్తున్న జక్కని సంజయ్ కుమార్**

**మద్దతు తెలిపిన మధుసూదనాచారి, నన్నపునేని నరేందర్**

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42 శాతం వాటా కల్పించాలని ఏకాశిల పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేస్తున్న జక్కని సంజయ్ కుమార్. జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనచారి, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతు గత ప్రభుత్వం 50 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి న్యాయం చేసింది కాని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు చాలా అన్యాయం చేస్తుంది, బీసీ లను మొత్తం అనగదొక్కె ప్రయత్నం చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నట్లు ఉంది బీసీ గురుకులాలకు కూడా చాలా అన్యాయం జరుగుతుంది. బీసీ లకు న్యాయం జరిగే వరకు ఎక్కడికి అయినా వెళ్తాం ఎంత వరకైనా పోరాడుతమని స్పష్టం చేశారు.

# మామిడి తోటలలో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు

మహబూబాబాద్, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్యమహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలోని పలు గ్రామాలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న శనివారం సందర్శించారు. సాగు లో వున్న ఆయిల్ పామ్, మిరప, మామిడి, కూరగాయ తోటలను పంటలలో తీసుకోవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. మహబూబాబాద్ జిల్లాలో 13,011 ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నవని, సీజన్ ప్రారంభం అవుతుందని తెలిపారు. మామిడి రైతులు మేలైన యాజమాన్య పద్ధతులతో పాటు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.మొగ్గలను ఉత్తేజపరచి తొందరగా పూత తెప్పించడానికి డిసెంబర్ 15-20ల మధ్య నీటి వసతి ఉన్న తోటల్లో పాదుల్లో తేలిక పాటి తడి ఇవ్వటం లేదా లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రా, ం యూరియా 5 గ్రా. చొప్పున కలిపి చెట్టుపై పిచికారి చేయడం వల్ల పూమొగ్గలు దాదాపు ఒకేసారి చిగురించి పూత త్వరగా వచ్చేలా చేయవచ్చునన్నారు.పచ్చిపూత దశలో అంటే పూత కాడలు బయటకు వచ్చే పూలు వికసించకుండా ఇంకా మొగ్గ దశలో ఉన్నప్పుడు లీటరు నీటికి 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారి చేయడం ద్వారా తేనె మంచు పురుగులను నివారించుకోవచ్చునన్నారు. పూత చుట్టు పురుగు పూతను గూడుగా ఏర్పరచుకొని, పూతను తిని విపరీతంగా నష్టపరుస్తుంది. ఇది ఆశించిన పూల గుత్తుల్లో పిందెలు ఏర్పడవని ఈ పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పూల గుత్తుల పై పిచికారి వేయాలన్నారు. చల్లని రాత్రులు, వెచ్చని పగటి వాతావరణంలో పూకాడలపై, పూల మీద తెల్లని పొడి లాంటి (బూడిద తెగులు) బూజు ఏర్పడుతుంది. దీని నివారణకు పూమొగ్గలు కనిపించిన దశలో లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం కలిపి పిచికారి చేయాలన్నారు.పూత దశలో బూడిద తెగులు కనిపిస్తే లీటరు నీటికి హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా డైనోకాప్ 1 మి.లీ. చొప్పున కలిపి పూత



కాడలు తడిచేలా పిచికారి చేయాలన్నారు.పూత మాడు తెగులు నివారణకు మొగ్గ బయటకు వచ్చే దశలో 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్, పచ్చిపూత మీద 1 గ్రా. కార్బండాజిమ్ లేదా 1 గ్రా. థయోఫినైట్ మిథైల్ ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. ఉద్యాన పంటల సాగు లాభదాయకమనిపంట మార్పిడి తో అధిక ఆదాయం-పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగుకు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తెలిపారు. తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి



అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు. క్షేత్ర సందర్శనలో ఉద్యాన అధికారి ఏ. జె. శాంతి ప్రియదర్శిని, కార్యాలయ అధికారి ఆర్. శ్రీనివాస రావు, రైతులు ఏలూరి నరసింహ రావు, ఆలె బిక్షం, దరావతు శ్రీనివాసు, దరావతు ఉమ, వెంకటేశ్వర్లు, యాకన్న, బిందు సేద్య అధికారులు అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఉపకులపతికి వినతి



హసన్ పర్తి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య,కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగ సంఘాల జాక్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం అందించారు. శనివారం బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగ సంఘాల జాక్ నాయకులు ఉపకులపతి ప్రతాప్ రెడ్డిని కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు.సుమారు 25 నుండి 30 సంవత్సరాల నుండి పనిచేస్తూ ఎటువంటి రెగ్యులరైజేషన్ కు నోచుకోలేదని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని,ఆ లోగా ప్రస్తుత బేసిక్ పే,డిఏ,హెచ్ ఆర్ ఏ తదితర అలవెన్సులతో కలుపుకొని టైమ్ స్కేల్ ఇవ్వాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఉపకులపతి అన్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, రాయికంటి సురేష్ కుమార్, నాగుల శివప్రసాద్,డాక్టర్ శాగంటి శ్రీనివాస్,సంగాల రాజమౌళి, కొడవటిగంటి దయాకర్,డాక్టర్ ఏ. సుదయ్య,సంగాల సుధాకర్,గోపి,రాజు,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



కాజీపేట డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ లోని సుబేదారిలోగల ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు కాజీపేట మండల పరిధిలోని 44, 64 డివిజన్ల పరిధిలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కు సంబంధించిన 18 మంది లబ్ధిదారులకు సుమారు 18 లక్షల 2వేల 88 రూపాయల విలువ గల చెక్కులను శనివారం వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఎంతోఅండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని, ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నాయని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని, అదేవిధంగా కాజీపేట మండల పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మి ఎవరికి ఇవ్వొద్దని, అలా ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కనుక నా దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాననీ, ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వద్దని, అర్హులను ప్రభుత్వ యంత్రాంగమయ్య సర్వే చేసి ఎంపిక చేసి కచ్చితంగా ఇస్తాదని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వచ్చే కొత్త సంవత్సరం నాటికి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం గ్యారెంటీ కూడా అమలులోకి రావాలని కోరుకుంటున్నానాని అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను నాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు నీలం రజిని, మెట్టుగుట్ట ఛైర్మన్ పైడిపాల రఘుచంధర్, జిల్లా నాయకులు కత్ర హరీష్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షుల వస్కుల నాగరాజు, కుర్ల మోహన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బైరి లింగామూర్తి , వస్కుల శంకర్, రాజారపు స్వామి, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ -కృష్ణ, యూత్ నాయకులు బస్కే ప్రణయ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు